# "ఆశ్రయం"

రవి-ఎస్-అవధాని



"మమ్మీ! వారం అంటే ఏమిటి?" అని అడిగేడు నిర్మల్.

"వారం అంటే వీక్-సెవెన్‌డేస్ - సన్డే, మండే అవి. వాటికి తెలుగు పేర్లు నీకు నేర్పాను కదా! మరిచిపోయావా?" అంది అమూల్య.

"లేదు మమ్మీ! మర్చిపోలేదు. ఆదివారం, సోమవారం గడగడ చెప్పాడు.

"వెరీగుడ్!" అని మెచ్చుకుంది.

"మరి అవి మనింట్లో దొరకుతాయా?" అన్నాడు.

"మనింట్లో దొరకడమేమిట్రా!" అంది ఆశ్చర్యపోతూ.

నిర్మల్ వయస్సు ఐదు సంవత్సరాలు. కాన్వెంట్‌లో సెకెండ్ క్లాస్ చదువుతున్నాడు. చురుకైనవాడు. వయస్సును మించిన తెలివి తేటలు ఉన్నాయి. తరచు సిల్లీ ప్రశ్నలు వేస్తుంటాడు.

"మరి అబ్బాయి మీ ఇంట్లో వారం దొరుకుతుందా? అని ఎందుకు అడుగుతున్నాడు" అని డ్రాయింగ్ రూమ్ వేపు చూపించాడు.

"ఏ అబ్బాయిరా?" అంటూ కొడుకు వెంట డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్లి చూసింది.

గుమ్మంలో పదేళ్ల కుర్రాడు స్కూల్ డ్రస్ వేసుకొని స్కూల్ బేగ్ చేత్తో పట్టుకొని నిల్చున్నాడు. అమూల్యను చూడగానే చేతిలో బేగ్ క్రిందపెట్టి చేతులు జోడించి "నమస్కారం అమ్మా!" అన్నాడు.

"ఎవరు బాబూ నువ్వు? ఇలా లోనికిరా! ఏంకావాలి?" అంది ఆప్యాయంగా.

ఆమె ఆప్యాయతకు ఆ అబ్బాయికి కాస్త ధైర్యం వచ్చింది. డ్రాయింగ్ రూమ్ లోనికి వచ్చాడు.

"నాపేరు విద్యాసాగర్ అండీ! భారతీ విద్యాలయాలో ఎయిత్ క్లాస్ చదువుతున్నాను. మీ ఇంట్లో వారం దొరుకుతుందేమోనని..." అన్నాడు సందేహంగా.

అమూల్య చిరునవ్వు నవ్వి "తప్పకుండా ఇస్తాను. నీకు ఏ వారం కావాలి?"

"ఏ వారం ఇచ్చినా పర్వాలేదు అమ్మా!" అన్నాడు ఎంతో సంతోషంగా.

"అంటే నీకింకా ఏ వారం కుదర్లేదా?"

"లేదండీ! మొదటిగా మీ ఇంటికే వచ్చి అడిగాను! మీరు ఏ వారం ఇవ్వగలరో చెప్తే మిగతా వారాలు ప్రయత్నిస్తాను".

"అలాగా!" అని ఆ అబ్బాయిని ఓ మారు ఆపాదమస్తకం చూసింది అమూల్య.

"కుర్రాడు బుద్ధిమంతుడు, వినయ విధేయతలు ఉన్నవాడి వలె ఉన్నాడు" అనుకుంది.

"మీ ఫాదర్ ఏం చేస్తున్నారు?"

"లేరండీ!" అన్నాడు విచారంగా.

"మమ్మీ, అమ్మమ్మ ఉన్నారండి. మమ్మీ

కాన్వెంటులో అన్‌ట్రైన్డ్ టీచర్‌గా జాబ్ చేసేది.. పెరాలిసిస్ రావడంవల్ల జాబ్ మానివేయవలసి వచ్చింది. అందుకే నేను వారాలు చేసుకుని చదువుకుందామను..."

"అలాగా పాపం! చూడు బాబూ! నువ్వు శ్రద్ధగా చదువుకుంటానంటే వారాల గురించి దిగులుపడకు. రెండు పూటలా రోజూ మా ఇంట్లోనే నీకు భోజనం పెడతాను. నీ చదువుకు కావలసిన పుస్తకాలు కొంటాను. స్కూల్ ఫీజు కడతాను. నువ్వు మాత్రం శ్రద్ధగా చదువుకోవాలి!" అంది.

ఆమె అభిమానానికి విద్యాసాగర్ ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. శ్రద్ధగా చదువుకుంటానండీ! సెవెన్త్ కామన్ ఎగ్జామ్స్‌లో నేను స్టేటు ఫస్ట్ వచ్చాను. అందుకు నాకు స్కాలర్‌షిప్ ఇచ్చారు" అన్నాడు ఎంతో ఉత్సాహంతో.

"సంతోషం బాబూ! ఈరోజు నుంచీ రెండు పూటలా భోజనానికి వచ్చేయి. మీ స్కూల్ టైమింగ్స్ ఏమిటి? మీ ఇల్లు ఎక్కడ?" అంది అమూల్య.

"న్యూకాలనీ ఇక్కడికి దగ్గరే! నాలుగు వీధుల అవల. స్కూల్ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకూ 2 గంటలనుండీ నాలుగు గంటల వరకు. మరి నేను భోజనానికి 12 గంటలకి స్కూల్ వదిలాక రావొచ్చాండీ?"

"పర్వాలేదు అప్పుడేరా! ఆ టైమ్‌కే మా నిర్మల్ కూడా కాన్వెంట్ నుండి వస్తాడు" అంది.

విద్యాసాగర్ అమితానందంతో అమూల్యకు మరొక మారు నమస్కరించి వెళ్లిపోయాడు.

ఆ అబ్బాయి వెళ్లిన వేపు చూస్తూ కూర్చుంది అమూల్య.

✻ ✻ ✻

"హేండ్సమ్ ఫిగర్ చూడవే!" అంది సౌమ్య.

"అవునే గుడ్ పర్సనాల్టీ!" అంది రూప.


"న్యూ బర్డ్!" కామెంట్ చేసింది హేమ.

"రేగింగ్ బేన్ చేశారు. లేకుంటే యీపాటికి మనకి సరండరయ్యేలా చేద్దును!" అంది భవాని.

వాళ్ల కామెంట్స్ విననట్లే నటించి నేరుగా వెళ్లి లాస్ట్ బెంచీ మీద కూర్చున్నాడు విక్రమ్.

"ఆపండే మీ కామెంట్స్! గడ్డి పువ్వుకూ గులాబీ పువ్వుకూ తేడా తెలియదు మీకు! ఆ శాల్తీ ఎవరనుకుంటున్నారు! మా వంటావిడ మనవడు!" అంది ప్రత్యూష.

ప్రత్యూష కాలేజీ బ్యూటీ! గర్విష్టి. ఎదుటివాళ్లను చులకనగా చూడడం, హేళన చెయ్యడం ఆమె హాబీ! వ్యాపారవేత్త



*భారత 12వ రాష్ట్రపతిగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన భారత భాగ్య విధాత డాక్టర్ అవుల్ పకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం (71)*

సుయోధనరావుగారి ఏకైక కూతురు. ఆమెకు ఇంటా బయటా కంట్రోల్ లేదు. అరడజను మంది బోయ్ ఫ్రెండ్స్ ఉన్నారు. ఆమె మెప్పు కోసం తిప్పలు పడేవారు పెక్కుమంది ఉన్నారు.

"హోమ్ సైన్స్ అనుకున్నాడు వలలుడు! అప్లైడ్ సైన్స్‌లో పప్పులుడకవని తెలియదు పాపం..."

లెక్చరర్ రావడంతో ప్రత్యూష కామెంట్ మధ్యలోనే ఆపివేసింది.

లెక్చరర్ అటెండెన్స్ తీసుకున్న తరువాత


"డియర్ స్టూడెంట్స్! మీకో గుడ్ న్యూస్! ఇంటర్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన బ్రిలియంట్ స్టూడెంట్ మన కాలేజీలో జాయిన్ అవడం, అతను మీ క్లాసులో ఉండడం ఎంతో హర్షించతగ్గ విషయం! అతను మిస్టర్ విక్రమ్! మీరు కూడా అతనివలె ర్యాంకులు సాధించాలి!" అని విక్రమ్‌ని పరిచయం చేశారు లెక్చరర్.

స్టూడెంట్స్ విక్రమ్ వేపు మెచ్చుకోలుగా

**(18వ పేజీ చూడండి)**

# ఆశ్రయం

(5వ పేజీ తరువాయి)



## నష్టం లేదు

నిర్మాతలను ఇబ్బందులకు గురిచేసి సినిమా ఛాన్స్‌లను పోగొట్టుకున్న ప్రియాంకా చోప్రా అజయ్‌దేవగన్, సల్మాన్‌ఖాన్, అనిల్‌కపూర్ వంటి పెద్ద హీరోలందరితో నటిస్తోంది. నాకు సినిమాల్లో నటించడం కేవలం హాబీ మాత్రమే. ఛాన్స్‌లు రాకపోయినందువల్ల వచ్చిన నష్టం ఏమీలేదు. నటనకు నా జీవితాన్ని అంకితం చెయ్యడం నాకు ఇష్టం లేదు అంటోంది. నాకు నచ్చిన రోల్స్ దొరికితే చేస్తాను లేదా ఇంకేదైనా నాకు నచ్చిన వృత్తి చేపడతాను అని తన మనస్సులోని అభిప్రాయాన్ని నిర్భయంగా చెబుతోంది.

చూడడం ప్రత్యూషకు నచ్చలేదు. క్లాస్ అవగానే "స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ మనకు ఈరోజు పిక్చరు పార్టీ డిన్నర్ ఇవ్వాలి!" అంది ప్రత్యూష.

"అవును ఇవ్వాల్సిందే!" అని స్టూడెంట్స్ అందరూ వంత పలికి విక్రమ్‌ని చుట్టుముట్టారు.

విక్రమ్ చిరునవ్వు నవ్వి

"ఫ్రెండ్స్! మీరు అడగకుండానే మీకు నేను పార్టీ ఇవ్వాలి! అయితే మీకు కనీసం టీ ఇప్పించగల స్తోమత లేదు నాకు. స్కాలర్‌షిప్ వచ్చింది కనుక కాలేజీలో జాయిన్ అయ్యాను. వారాలు చేసుకుని పొట్ట నింపుకుంటున్న నాకు ఓ పుణ్యాత్ముల ఇంట ఆశ్రయం లభించి..."

"వెరీ సారీ! విక్రమ్ నీ పరిస్థితి తెలియక అడిగాము. నిన్ను ఇన్సల్ట్ చెయ్యాలని కాదు. నీకు ఎప్పుడు ఏ సహాయం కావల్సినా మేం ఉన్నాం! పద కేంటీన్‌కి వెళ్దామని బలవంతంగా తీసుకువెళ్లారు.

క్లాస్ మేట్సంతా అలా విక్రమ్‌ని సపోర్టు చెయ్యడం, ఆరాధించటం ప్రత్యూషకు నచ్చలేదు. విసురుగా తనబోయ్ ఫ్రెండ్స్‌తో కలిసి బయటకు వెళ్లిపోయింది.

చదువు విషయంలో ఎప్పుడు ఎవరికి ఎటువంటి డౌట్సు వచ్చినా వారు విక్రమ్ సహాయం పొందుతున్నారు. ఇప్పుడు ప్రత్యూషను క్లాస్‌మేట్స్ అంతగా పట్టించుకోవటం లేదు. విక్రమ్ ప్రోత్సాహంతో అందరూ చదువు మీద శ్రద్ధ వహించారు.

ప్రత్యూష ప్రవర్తన రోజు రోజుకూ హద్దు మీరిపోయింది. ఫలితం ఇంట్లో వారికి తెలిసేసరికి పరిస్థితి పూర్తిగా చేయిదాటిపోయింది. ఆమె కాలేజీ మానివేయవలసివచ్చింది. ఆమె ఫ్రెండ్స్ మొహం చాటేశారు. అదే సమయంలో సుయోధనరావుగారికి బిజినెస్‌లో తీవ్రనష్టం వచ్చింది. ఆస్తినంతా అప్పులవాళ్లు స్వాధీనపర్చుకున్నారు.

సుయోధనరావుగారు ఓ రోజు విక్రమ్‌ని రమ్మనమని కబురు పంపితే వెళ్లాడు.

విక్రమ్ చదువు విషయం అడిగి తెలుసుకున్నారు సుయోధనరావుగారు. మాటల సందర్భంగా "నాకో హెల్ప్ చెయ్యాలోయ్!" అన్నారు.

"చెప్పండి సార్" అన్నాడు.

"అమ్మమ్మ పోయిన తరువాత వారికి మరొక మంచి వంట మనిషి దొరికుండదు. బహుశా మంచి వంట మనిషిని చూడమంటారు కాబోలు!" అని అనుకున్నాడు.

"మా అమ్మాయి ప్రత్యూష నీకు తెలుసుకదా! చదువు మీద ఇంటరెస్ట్ లేదని కాలేజీ మానివేసింది. అమ్మాయికి ఇక మేరేజ్ చెయ్యాలనుకుంటున్నాం! మా అమ్మాయిని నువ్వు పెళ్లి చేసుకోవాలోయ్!" అన్నారు సుయోధనరావుగారు.

"అవును బాబూ! నీలాంటి బుద్ధిమంతుడికిచ్చి చేస్తే మంచిదని అనుకుంటున్నాం. నీ చదువుకేమీ ఇబ్బంది లేదు. నువ్వెంతవరకూ చదువుకోవాలనుకుంటే అంతవరకూ నీకు చదువు చెప్పిస్తాం. మా ఇంట్లోనే ఉండొచ్చు" అన్నారు భానులక్ష్మిగారు.

వారి మాటలకు షాక్ అయ్యాడు విక్రమ్.

అతను నోరు విప్పి సమాధానం చెప్పే లోపల ప్రత్యూష సుడిగాలిలా వారి ముందుకు వచ్చి -

"స్టాపిట్! ఏమిటిది? నన్నడగకుండా నా పెళ్లి విషయం చర్చించటమేంటి? వంటావిడ మనవడు ఇంటింటా వారాలు చేసుకునేవాడికి మీ కూతుర్ని కట్టబెట్టాలనుకుంటున్నారా? నేను చచ్చినా ఈ పెళ్లికి అంగీకరించను. మీకు ఇబ్బంది అయితే చెప్పండి, నేను బయటకు వెళ్లిపోతాను" అంది విసురుగా.

ఈ విషయాలన్నీ లోగడ భార్యకు చెప్పాడు విక్రమ్. ఆ విషయాలు అమూల్యకు ఈరోజు గుర్తుకొచ్చాయి.

"ఏంటోయ్! అంత పరాకుగా ఉన్నావ్!" అన్న భర్త విక్రమ్ మాటలకు ఉలిక్కిపడి మళ్లీ ఈ లోకంలోకి వచ్చింది.

భర్త రాకను గమనించనందుకు నొచ్చుకుంది.


"అబ్బే ఏం లేదండీ!" అని వారాలకోసం వచ్చిన అబ్బాయి విషయం భర్తకు చెప్పింది.

"చాలా మంచి పని చేసేవోయ్! ఆనాడు మీ ఇంట్లో నాకు ఆశ్రయం ఇచ్చి మీవాళ్లు నన్ను ఆదుకున్నారు! వారి చలువ వల్లే నేను ఇంతవాడినయ్యాను..."

"ఇక చాలు ఆపండి! సమయం దొరికితే వాళ్లను పొగడ్తలతో ముంచెత్తుతారు. మీరు మాకు

## ఫ్లాప్ పెయిర్

ఈషాడియోల్ కొత్త ప్రియుడు, 'క్యాదిలేనే కహా' హీరో తుషార్ కపూర్‌లు ఫ్లాప్ పెయిర్‌గా బాలీవుడ్‌లో పేరుపొందారు. వీరిద్దరూ కలిసి నటించిన చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘోరంగా దెబ్బతింది. దీనితో ఈషా, తుషార్‌ను నిర్మాతలు ఫ్లాప్ పెయిర్‌గా భావిస్తున్నారు.






**"పండుగలు" దేనికి?**

గ్యాస్ సిలిండర్ "బరువు" తగ్గించడానికి!

* * *

**"ఆకాశం"లో "చుక్కలు" ఎందుకు?**

"కరెంటు బిల్లు" అందుకున్నప్పుడు తిలకించడానికి!

* * *

**"మేకప్" లేని "తార"...?**

ఉప్పులేని కూర!

* * *

**"పదవి" దేనికి?**

కోట్లకు "పడగ" ఎత్తడానికి!

* * *

**అణ్వస్త్రాలతో "యుద్ధం" వస్తే...?**

"అన్న వస్త్రాలు" కరువవుతాయి!

* * *

**"అపార్ట్‌మెంట్స్" ఎందుకు?**

నెల,నెలా "యినప్పెట్టె" నింపుకోడానికి!

* * *

**నేటి మన నాయకులకు తెలిసిందీ, తెలియనిదీ ఏమిటి?**

తెలిసింది "కూడ" బెట్టడం తెలియంది "కూడు" పెట్టడం!

* * *

**మనం పాతాళలోక వాసుల్తో "వియ్యం" ఎప్పుడు అందుకుంటాం?**

ఓ.ఎన్.జీ.సీ వాళ్ల "డ్రిల్లింగ్" పూర్తి కాగానే!

* * *

**దేశంలో అన్ని "పార్టీలు" ఎందుకు?**

దుమ్మెత్తి పోసుకోడానికి!

* * *

**దేవాలయాల్లో "బూతు బొమ్మలు" ఎందుకు?**

వాటి కోసమైనా ప్రజలు "గుళ్లూ - గోపురాలూ" దర్శిస్తారని!

చేసిన సహాయం చిన్నదేం కాదు. ఈ రోజుల్లో పైసా కట్నం లేకుండా నాలాంటి అవిటిదానిని ఎవరు చేసుకుంటారు! మీరు చేసిన సాయం జన్మజన్మలకూ మరువరానిది" అంది అమూల్య గంభీరంగా.

విక్రమ్ ఏమో చెప్పబోయాడు. కాని ఆవరకే భార్య కిచెన్‌లోకి వెళ్లిపోవడంతో మౌనం వహించాడు.

"డాడీ! ఆ అబ్బాయి మీ ఇంట్లో వారం దొరుకుతుందా అని అడిగితే మమ్మీ భోజనం పెడతాను అని ఎందుకు చెప్పింది!" అని అడిగాడు నిర్మల్.

విక్రమ్ చిరునవ్వు నవ్వి వాడికి అర్థమయ్యేటట్లు చెప్పాడు.

అమూల్యకు నెలలు నిండుతున్నాయి. వంట మనిషి కోసం శాస్త్రిగారికి చెప్పాడు. ఆయన ఈ రోజు సాయంత్రం వంట మనిషిని పంపిస్తానని చెప్పారు. ఆ విషయం విక్రమ్ భార్యకు చెప్పాడు.

ఆ సాయంత్రం అమూల్య కొడుకు చేత హోమ్ వర్క్ చేయిస్తోంది. ప్రక్కనే సోఫాలో కూర్చుని వీక్లీ తిరగవేస్తున్నాడు విక్రమ్.

విద్యాసాగర్ వచ్చి విక్రమ్‌తో "నమస్కారం" అన్నాడు.

"నేను హోమ్ వర్క్ చేస్తున్నాను! నువ్వు చేశావా?" అన్నాడు నిర్మల్.

"చేశాను" అన్నాడు విద్యాసాగర్.

"ఉదయం చెప్పేనే యీ అబ్బాయేనండీ!" అని భర్తతో చెప్పి "రా, బాబూ! కూర్చో. మా అబ్బాయి హోమ్‌వర్క్ అవగానే మీ ఇద్దరికీ భోజనం పెడతాను. నీకు తొందరలేదు కదా!" అంది.

"నాకు తొందర లేదండీ! అమ్మగారు మీకు వంటమనిషి కావాలని శాస్త్రిగారికి చెప్పారుట. వాళ్లింట్లోనే మేము ఉంటున్నాం. ఆయనకు పని ఉందని నాతో పంపించారు. బయట నిల్చుంది" అన్నాడు.

"లోపలికి రమ్మను బాబూ!" అంది అమూల్య.

విద్యాసాగర్ వెళ్లి ఆవిడను తీసుకొని వచ్చి -

"మా అమ్మమ్మగారేనండి" అన్నాడు.

ఆవిడను చూసి విక్రమ్ షాక్ అయ్యాడు.

"అమ్మగారు మీరా!" అన్నాడు.

"విక్రమ్! బాబూ నువ్వా మా మనవడికి ఆశ్రయం...!"

"అంటే యీ అబ్బాయి?"

"నా మనవడు! ప్రత్యూష కొడుకు!" అన్నారు భానులక్ష్మిగారు. తలవంచుకుని బొంగురుపోయిన గొంతుకతో.

భార్యా భర్తలిద్దరూ షాక్ అయ్యారు ఆవిడ మాటలకు.